జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 13 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 9

పాల్వంచలో రూ.47.81 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


- మౌలిక వసతుల కల్పనతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- ప్రతి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- డ్రెయిన్లు, రోడ్లు 100 శాతం పూర్తి చేస్తాం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు



పాల్వంచ, నవంబర్ 12, ప్రజాజ్యోతి: మౌలిక వసతుల కల్పనతోనేప్రాంతాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు

మిగతా 2 లో...

- పాలా..? విషమా..? ప్రజల ప్రాణాలతో వ్యాపారుల చెలగాటం...
- నీళ్లు, పౌడర్‌తో పాలు.. తాగేది పాలో.. రసాయనమో..?
- టీ షాపుల్లో కల్తీ టీ.. పట్టించుకోని అధికారులు...
- కల్తీ పాలకు బలవుతున్న ప్రజారోగ్యం...
- తనిఖీలు లేవు.. భయం లేదు.. మణుగూరు లో కల్తీ రాజ్యం...



మణుగూరులో విచ్చలవిడిగా ...

6 లో..

కల్తీ పాల దందా..!

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు, ప్రజాజ్యోతి

మణుగూరు పట్టణంలో కల్తీ పాల వ్యవహారం కలకలం రేపుతోంది. స్వచ్ఛమైన పాల పేరిట జరుగుతున్న మోసం వెలుగు చూస్తోంది. ఐదు లీటర్ల పాలను నీరు పోసి పదిహేను లీటర్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు పట్టణంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాలు చిక్కగా, తెల్లగా కనిపించేందుకు పౌడర్, పాడి పదార్థాలు కలుపుతున్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి తరలివస్తున్న పాల ప్యాకెట్ల నాణ్యతపై కూడా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు, చాయ్ దుకాణాల్లో ఇదే పాలను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. కల్తీ పాల సేవనంతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బూర్గంపాడు గురుకుల పాఠశాల_ కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



- విధుల్లో లేని వార్డెన్ కు మేమో జారీ చేయాలని ఆదేశించిన కలెక్టర్
- వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12 ,(ప్రజా జ్యోతి) వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం లో గల మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల (బాలుర) గురుకుల పాఠశాల, కళాశాల – భద్రాచలం వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో 420 విద్యార్థులు ఉండగా.. 320 మంది పాఠశాల విద్యార్థులు, 100 మంది కళాశాల విద్యార్థులకు అందిస్తున్న వసతులను, భోజన ఏర్పాట్లను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాలును పరిశీలించి,అక్కడే ఉన్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.. ప్రతిరోజూ నిర్ణీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే వివరాలను హెల్త్ సూపర్వైజర్ సాయి ప్రియ, హిందీ ఉపాధ్యాయులు శైలజ,పీఈటీ భాస్కర్ లను నుంచి

మిగతా 2 లో...

మణుగూరు జడ్పీ స్కూల్లో గ్రంథాలయం.. స్కౌట్స్ ప్రారంభం

- విజ్ఞానానికి గ్రంథాలయం.. క్రమశిక్షణకు స్కౌట్స్ - ఎమ్మెల్యే పాయం
- విద్యార్థుల భవిష్యత్తుకు పుస్తక పఠనమే పునాది
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- పాలాభిషేకంతో.. హాజరైన నాయకులు, విద్యార్థులు



మణుగూరు క్రైమ్, నవంబర్ 12, ప్రజాజ్యోతి మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానవంతులుగా ఎదుగుతారనితెలిపారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని పెంపొందిస్తాయని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించేలా

మిగతా 2 లో...

ఒకే కుటుంబంలో నాలుగు మరణాలు

- గ్రామంలో తీవ్ర విషాదం..!
- మూఢనమ్మకాలు, భయాందోళనలే కారణమా..?
- హత్యల తర్వాత భయంతో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం..!
- ఘటనపై పోలీసుల దర్యాప్తు...
- మూఢనమ్మకాలపై అవగాహన అవసర మంటున్న స్థానికులు..!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 12, ప్రజాజ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతంలో ఒకే కుటుంబంలో నాలుగు మరణాలు సంభవించిన ఘటన స్థానికంగా

మిగతా 2 లో...

ఒకే కుటుంబంలో నాలుగు మరణాలు

(మొదటి పేజీ తరువాయి...)

తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనకు సంబంధించి వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం తెలుస్తోంది. స్థానికుల కథనం ప్రకారం.. మంత్రాలు చేస్తున్నారనే అనుమానం తో ఇద్దరు వృద్ధులు మృతి చెందిన ఘటన ఇటీవల చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల వివరాలు, హత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తులోనే ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అనంతరం అదే కుటుంబానికి చెందిన మరో ఇద్దరు రాంబాబు, సునీత మృతి చెందినట్లు సమాచారం. హత్యల అనంతరం కుటుంబం తీవ్ర భయాందోళన, మానసిక ఒత్తిడికి గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. వారు విషపదార్థం కలిగిన పానీయం సేవించినట్లు తెలుస్తోంది. వెంటనే వారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్య వర్గాలు తెలిపినట్లు తెలిపాయి. ఈ మరణాలకు గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఒకే కుటుంబంలో వరుస మరణాలు సంభవించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మూఢనమ్మకాలు, నిరాధారమైన అనుమానాలు కుటుంబాల్లో భయాందోళనలకు కారణమవుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల్లో మూఢనమ్మకాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, మానసిక భరోసా కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఎవరిపైనా నిర్ధారణ కాని ఆరోపణలు చేయవద్దని, దర్యాప్తు పూర్తయ్యే వరకు వేచి చూడాలని అధికారులు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.

మణుగూరు జడ్పీ స్కూల్లో గ్రంథాలయం.. స్కాట్స్ ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి...)

తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరుకుగా పాల్గొనాలని, గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంట్లో ఉరివేసుకొని వ్యక్తి మృతి



కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 12,(ప్రజాజ్యోతి) పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస బంజారా కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే.. శ్రీనివాస బంజారా కాలనీకి చెందిన వీరాపురం భాస్కర్ (46) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో ఆయన భార్య మాధవి కూలి పనులకు వెళ్లగా, ఉదయం 9 గంటల సమయంలో కుమారుడు అఖిల్ కూడా విధులకు వెళ్లాడు. దీంతో భాస్కర్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో భార్యతో ఫోన్‌లో మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అనంతరం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వచ్చిన కుమారుడు అఖిల్ తలుపులు తెరిచి చూడగా, హాల్లోని కిటికీ రాడ్డుకు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో తండ్రి కనిపించాడు. దీంతో ఆందోళనకు గురైన కుమారుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు నారపోగు తార, గుర్రం సుమలత అక్కడికి చేరుకున్నారు. వారి సహాయంతో భాస్కర్‌ను కిందకు దించి వెంటనే అంబులెన్స్‌లో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న భార్య మాధవి ఆసుపత్రికి చేరుకొని భర్త మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరైంది. ఘటనపై మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బూర్గంపాడు గురుకుల పాఠశాల_ కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించే విధానం, వంటశాలలో పాటిస్తున్న పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు.

అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన కాయకురాలు, బియ్యం, ఇతర నిత్యావసర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలను ఎంతకాలం నిల్వ ఉంచుతున్నారు, వాటి నాణ్యతను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అనే విషయాలను సంబంధిత సిబ్బందిని నుంచి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం అందిస్తున్న స్నాక్స్ వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ సమతుల్యమైన, పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు.ఈ క్రమంలో విద్యార్థులకు సిద్ధం చేసిన ఆహార పదార్థాలను, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి స్టాక్ బుక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంటశాల పరిసరాలు, ఆహార పదార్థాల నిల్వ గదులను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు తాజా కాయకురాలు, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సమయంలోనూ, భోజనం వడ్డించే సమయంలోనూ పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆర్ఓ ప్లాంట్ పనితీరుపై ఆరాతీశారు.

విద్యార్థులకు నిరంతరం శుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం, తాగునీరు, వసతి సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని, పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం క్రీడల్లో ప్రాతినిధ్యం వహించేలా పాఠశాల, కళాశాల పిఈటిలతో సంప్రదించి రాణించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.

అనంతరం వసతి గృహంలో వార్డెన్ విధుల్లో లేకపోవడంతో తక్షణమే మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

పాల్వంచలో రూ.47.81 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలో రూ.47.81 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్నపలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. 8వ డివిజన్ అయ్యప్ప నగర్‌లో రూ.14 లక్షలతో రోడ్డు, డ్రెయిన్ విస్తరణ పనులకు, శ్రీనివాస కాలనీలో రూ.13.90 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా అయ్యప్ప నగర్–ఒడ్డుగూడెం పరిధిలో రూ.5.95 లక్షలతో, 45వ డివిజన్ ఒడ్డుగూడెంలో రూ.3.96 లక్షలతో స్లాబ్ కవర్లు, కల్వర్టు నిర్మాణ పనులకు, 36వ డివిజన్ గట్టాయిగూడెంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి బస్తీలో రహదారులు, మురుగునీటి కాలువల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. నిధుల కొరత లేకుండా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. మంజూరైన అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనుల పురోగతిని స్థానిక నాయకులు, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, తహసీల్దార్ దారా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు ఆడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, దంతెబోయిన నరేష్, పగిడిపల్లి జయలక్ష్మి , సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, తెలుగుదేశం నాయకులు కనగాల అనంత రాములు, చల్లగుండ్ల వీరభద్రం, వీసంశెట్టి పద్మజ, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, గౌతమి కృష్ణ, యాకయ్య, ఆలపాటి ప్రసాద్, నామ పండు, నామ నవీన్, దినేష్, రవీందర్, లాల్ పాషా, ఆదినారాయణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అథ్లెటిక్స్‌లో రామవరం విద్యార్థిని ప్రతిభ

- **రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం.. జాతీయస్థాయి పోటీలకు హర్షిక ఎంపిక**



కొత్తగూడెం, నవంబర్ 12, ప్రజాజ్యోతి : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా క్రీడారంగంలో అద్భుత ప్రతిభ కనబరచగలరని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని జె. హర్షిక నిరూపించింది. అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి, పట్టుదలతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం పాఠశాలతో పాటు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. హర్షిక సాధించిన విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షికను ఘనంగా అభినందించి సత్కరించారు. ఆమెకు శిక్షణనిచ్చి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయురాలు ధర్మమ్మను కూడా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భరత్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. హర్షిక సాధించిన విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని హర్షిక విజయం మరోసారి చాటిచెప్పింది. జాతీయస్థాయిలోనూ ఆమె విజయపరంపర కొనసాగాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

గోదావరి పుష్కరాలకు అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించాలి

• జిల్లా కలెక్టర్ అంకిత్





కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12,(ప్రజా జ్యోతి)

గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ఘాట్ల అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. భక్తులకు వసతి, భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచేందుకు అవసరమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. సిబ్బందికి వసతి, భోజన ఏర్పాట్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట ఐటీసీ వంటి సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల సహకారాన్ని పరిశీలించాలని సూచించారు.భద్రాచలం ఆలయానికి చేరుకునే రహదారుల అభివృద్ధికి సంబంధించి వంతెన నుంచి ఆలయం వరకు సుమారు రూ.14 కోట్లతో, బండ్ నుంచి ఆలయం వైపు సుమారు రూ.2.60 కోట్లతో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. రహదారుల అభివృద్ధి పనుల విషయంలో రోడ్లు, భవనాల శాఖ, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.హామ్ రహదారుల మరమ్మతులు, ఒప్పందాలకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించి రహదారులపై ప్రయాణం సాఫీగా జరిగేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ భద్రాచలం పరిధిలో గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులు, ప్రస్తుతం ఉన్న ఘాట్ల మరమ్మతులు, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సురక్షితంగా స్నానాలు ఆచరించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి వివరించారు. ఘాట్ల వద్ద తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాలు, రద్దీ నియంత్రణకు అవసరమైన చర్యలను వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ కొత్త ఘాట్ల నిర్మాణంతో పాటు ఇప్పటికే ఉన్న ఘాట్ల మరమ్మతులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దుమ్ముగూడెం ఘాట్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయాలని, బూర్గంపాడు మండలం మోతే వద్ద వీఐపీ ఘాట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రాచలం, బూర్గంపాడు, మణుగూరు,దుమ్ముగూడెం ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ఏరియాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.సారపాకలోని పుష్కరవనం పరిధిలో ఉన్న సుమారు 75 ఎకరాల స్థలాన్ని పరిశీలించి, అక్కడి చెట్లకు నష్టం కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లకు అనువైన ప్రణాళిక రూపొందించాలన్నారు. అవసరమైతే సమీపంలోని అటవీ శాఖకు చెందిన యూకలిప్టస్ ప్లాంటేషన్, ఇతర ప్రభుత్వ భూములు, ప్రైవేటు వ్యవసాయ భూములను కూడా పరిశీలించాలని సూచించారు. గుర్తించిన స్థలాలు సరిపోకపోతే అదనంగా మరో 30 ఎకరాల వరకు అనువైన భూమిని గుర్తించడంతో పాటు సుమారు 10 ఎకరాలను ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు.ప్రైవేటు భూములను పార్కింగ్ లేదా ఇతర అవసరాలకు వినియోగించాల్సి వస్తే రైతులతో ముందుగానే చర్చించి, పంట నష్టం, భూమి వినియోగానికి సంబంధించిన పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చివరి నిమిషంలో భూ వివాదాలు తలెత్తకుండా కనీసం ఆరు నెలల ముందుగానే రైతులతో సంప్రదింపులు జరపాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పార్కింగ్, హోల్డింగ్ ఏరియాలకు అనువైన స్థలాలను పరిశీలించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వాహనాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా నిర్ధారించడంతో పాటు పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ఏరియాలను గుర్తించి ట్రాఫిక్ నిర్వహణ చేపడతామన్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాల్లో సూచిక బోర్డులు, రేడియం, ఎల్ఈడీ బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లోనూ రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల భద్రత, రద్దీ నియంత్రణకు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పిస్తూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీరామనవమి ఉత్సవాల సమయంలో అనుసరించిన విధానాన్ని పరిగణనలోకి తీసుకొని క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు తాగునీటి సరఫరా, రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఘాట్ల వద్ద, క్యూలైన్లలో తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని,ప్రసాదం కౌంటర్లు,ఫుడ్ కోర్టులు, అన్నదాన కేంద్రాలకు అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు.భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా భద్రాచలం, పర్ణశాల ప్రాంతాల్లో తాత్కాలిక ఆసుపత్రుల ఏర్పాటుకు అవసరమైన ప్రదేశాలను గుర్తించి, తగిన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లతో కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలు, ఇతర తాత్కాలిక సదుపాయాల ఏర్పాటుకు వాటర్‌ప్రూఫ్ టెంట్లను వినియోగించాలని సూచించారు.ఘాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకల మార్గాలు, శానిటరీ కాంప్లెక్స్‌ల వద్ద నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. చెత్త తొలగింపు, మరుగుదొడ్ల శుభ్రత, తాగునీటి సరఫరా నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. పుష్కరాల సమయంలో భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించేందుకు గెస్ట్‌హౌస్‌లను గుర్తించాలని, వీఐపీల వసతి, వాహనాల కాన్వాయ్ పార్కింగ్, పరిసరాల అభివృద్ధి, ల్యాండ్‌స్కేపింగ్ పనులపై కూడా దృష్టి సారించాలని సూచించారు.పుష్కరాల సందర్భంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా అటవీ ప్రాంతాల్లో పర్యాటక కాటేజీలు, క్యాంపింగ్ సదుపాయాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.దీనివల్ల పర్యాటకులకు అదనపు సదుపాయాలు కల్పించడంతో పాటు పర్యాటక ఆదాయం పెంపునకు అవకాశం ఉంటుందన్నారు.అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని, కేవలం ప్రాథమిక అంచనాలతో కాకుండా అవసరమైన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని వివరణాత్మక ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత కన్సల్టెంట్ ఏడు రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని, తాత్కాలిక సదుపాయాల ఏర్పాట్లకు సంబంధించి రెండు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతిపాదనలను ఉన్నత స్థాయిలో సమర్పించి అవసరమైన ఆమోదాలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పుష్కరాల ఏర్పాట్లలో ఏ శాఖకు సంబంధించిన పనులైనా పరస్పర సమన్వయంతో పూర్తి చేయాలని, సమావేశాల్లో ఒకరిపై మరొకరు బాధ్యతలు నెట్టివేయకుండా సమస్యలను సబ్ కలెక్టర్ లేదా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి అన్ని అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తయ్యేలా అధికారులు నిర్దిష్ట గడువులతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి పి ఓ అనూష,సీపీఓ సునీత , , దేవాదాయ శాఖ ఈఓ దామోదరరావు , నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఎస్పీడీసీఎల్ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారులు, పర్యాటక శాఖ, ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ, మత్స్యశాఖ, డీపీఆర్వో, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలం ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు

► విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం

► ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు



భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తక పఠనాన్ని అలవాటు చేసి, వారిలో విజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకత, విద్యానైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, మూడో వార్డు సభ్యుడు బొంతరమణ, గ్రంథాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

• ఏజెన్సీ ప్రాంతాల్లో న్యాయవ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలి

• హైకోర్టు జడ్జికి బార్ అసోసియేషన్ వినతి



భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో న్యాయవ్యవస్థను బలోపేతం చేసి, గిరిజన, గ్రామీణ ప్రజలకు సత్వర న్యాయం అందించాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్‌కు గురువారం వినతిపత్రాలు సమర్పించారు. సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ అతిథి గృహంలో న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాదులు పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.భద్రాచలం డివిజన్ పరిధిలో కేసుల సంఖ్య, భౌగోళిక విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రాచలం కేంద్రంగా అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక కోర్టులో ఖాళీగా ఉన్న జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ పోస్టులో పూర్తి స్థాయి న్యాయమూర్తిని తక్షణమే నియమించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు భూ బదలాయింపు నిరోధక చట్టం, పెసా, అటవీ హక్కుల చట్టాలకు సంబంధించిన కేసుల సత్వర పరిష్కారం కోసం హైకోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, మంగపేట ప్రజలకు స్థానికంగా న్యాయసేవలు అందించేందుకు ఏటూరునాగారం కేంద్రంగా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు.

భద్రాచలం కనకదుర్గమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.1.55 లక్షలు

- ఇరుముడి సామగ్రి వేలంలో రూ.32,500 ఆదాయం



భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): భద్రాచలం బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు, ఇరుముడి సామగ్రి వేలంపాట నిర్వహించారు. హుండీ లెక్కింపులో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.1,55,001 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.అదేవిధంగా ఇరుముడి మాలకు సంబంధించిన సామగ్రి వేలంపాట నిర్వహించగా రూ.32,500కు వేలం ఖరారైంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాగాపు రాజు, ఈవో, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని చైర్మన్ తెలిపారు.

ప్రపంచ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్ శంకర్రావు

- యువతకు ధీటుగా పోటీల్లో పతకాలు
- శంకర్రావు ను ప్రశంసించి సత్కరించిన ఎమ్మెల్యే వెంకటరావు



భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):
అమెరికాలో ఇటీవల నిర్వహించిన ప్రపం చ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో మాస్టర్–4, 83 కిలో ల విభాగంలో రజత, కాంస్య పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు దేశరాజు వెంకట శంకర్రావును ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘనంగా సత్కరించారు. శంకర్రావుకు పతకాన్ని అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా పట్టుదల, కఠోర శ్రమ, క్రమశిక్షణతో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం భద్రాచలం ప్రాంతానికి, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి గుర్తింపు తీసుకువచ్చిన శంకర్రావు విజయ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయనకు శిక్షణ అందించిన సిటీ స్టైల్ జిమ్ కోచ్, జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డిని కూడా ఎమ్మెల్యే అభినందించారు.

భద్రాచలం టూ పంచారామాలకు ప్రత్యేక బస్సులు

- శబరిమల యాత్రకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు
- భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య





భద్రాచలం నవంబర్ 12, (ప్రజా జ్యోతి)
భద్రాచలం ఆర్ టి సి డిపో నుండి ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈసంవత్సరం కూడా కార్తీక మాసంలో ప్రసిద్ద పుణ్యక్షేత్రాలైన అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట పంచారామ దర్శనం కోసం కొత్త సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సు ఆదివారం రాత్రి 20.00 గంటలకు బయలుదేరి కార్తీక సోమవారం రోజున అయిదుపుణ్యక్షేత్రాలను దర్శింపచేసి మంగళవారం ఉదయం 4.00 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని ఆయన అన్నారు. టికెట్ వెల పెద్దలకు 2150/– రూపాయలు, పిల్లలకు 1100/– రూపాయలు, అలాగే అన్నవరం వెళ్ళు భక్తులకు కూడా ప్రతీ ఆదివారం రాత్రి 21.00 గంటలకు బస్సు బయలుదేరుతుందని, అన్నవరం నకు ఛార్జ్ ఒకవైపు 500/– రూపాయలు మాత్రమేనని ఆయన అన్నారు.

›» శబరిమల యాత్రకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు

శబరిమల యాత్రకు వెళ్ళు అయ్యప్ప స్వాముల కొరకు కొత్త సూపర్ లగ్జరీ బస్సు లను అద్దెకు ఇవ్వబడునని, ఇట్టి శబరిమల యాత్రకు వెళ్ళు బస్సు లో గురుస్వామి కి ఉచిత ప్రయాణం కలదని, ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట వారికి సామానులను చూసుకొనుటకు ఒక మనిషికి సీట్ లేకుండా ఉచిత ప్రయాణం ఇవ్వబడునని, 40 మంది ప్రయాణికులు బ్యాచ్ గా ఉంటే విజ్ఞాన విహార యాత్రలకు మీరు కోరిన చోటికి బస్సులు ఇవ్వబడుందని ఆయన అన్నారు.

స్వామివారి నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళం





భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించే ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఇరువురు దాతలు చేరొక రూ.లక్ష విరాళంగా అందజేశారు.విజయవాడ అయోధ్యనగర్‌కు చెందిన అలహోర తిరుమల గోదావర్తి గోపాలకృష్ణమాచార్యులు, వనజ దం పతులు రూ.లక్ష,కోదాడ శ్రీనివాసనగర్‌కు చెందిన కందిబండ ఉపేందర్ రావు, కృష్ణవేణి దంపతులు మరో రూ.లక్ష విరాళంగా సమర్పించారు. గురువా రం ఆలయానికి చేరుకున్న వారు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థానం అధికారులకు అన్నదాన నిమిత్తం విరాళాలు అందజేసి రసీదును స్వీకరించారు. స్వామివారి అన్నదాన సేవకు భక్తితో విరాళాలు అందించిన దాతలను ఆలయ వర్గాలు అభినందించాయి.

డీసీఎం వ్యాన్ చక్రం కింద పడ్డ పారిశుద్ధ్య కార్మికురాలి చేయి

- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స, నుజ్జునుజ్జు అయిన చేయి భాగం
- బాధితురాలను పరామర్శించి, ధైర్యం చెప్పిన సర్పంచ్ పూనెం కృష్ణ





భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):
భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ సమీపంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న సూదల స్వరాజ్యం (53) ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఆమె చేతిపై నుంచి డీసీఎం వ్యాన్ టైర్ వెళ్లడంతో చేయి తీవ్రంగా నుజ్జునుజ్జయింది. అక్కడే ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ నవీన్ చాకచక్యంగా స్పందించి గాయపడిన పారిశుద్ధ్య కార్మికురాలు స్వరాజ్యాన్ని అంబులెన్స్ సహకారంతో ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. బాధితురాలకు ధైర్యం కల్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ... స్వరాజ్యం వైద్యం కొరకు ప్రభుత్వం అన్నిరకాలుగా తోడుంటుంది అని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రమాద సమయంలో చాకచక్యంగా స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ నవీన్ నీ స్థానికులు అభినందించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీపీఐ నేత తోగటి కుమార్

- ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన నేత, బొడ్డు వారి బజార్ లో రోడ్డుకు మరమ్మతు



పినపాక, నవంబర్ 12(ప్రజాజ్యోతి) ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచాక ప్రజల మొఖం కూడా చూడని నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఓడిపోయినప్పటికీ తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆదర్శంగా నిలిచారు సీపీఐ పినపాక మండల కార్యదర్శి తోగటి కుమార్.గత పంచాయతీ ఎన్నికల్లో 11వ వార్డు నుంచి పోటీ చేసిన తోగటి కుమార్, ఎన్నికల ప్రచారంలో భాగంగా బొడ్డు వారి బజార్ లో పర్యటించారు. ఆ సమయంలో స్థానికులు తమ బజార్ లో రోడ్డు దాటడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కుమార్.. "నేను ఈ ఎన్నికల్లో గెలిచినా, ఓడిపోయినా సరే ఈ సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తాను" అని ప్రజలకు హామీ ఇచ్చారు.ఎన్నికల ఫలితాల్లో ఆయన ఓటమి పాలైనప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీని మాత్రం మరువలేదు. అన్నట్టుగానే తాజాగా బొడ్డు వారి బజార్ లో ప్రజలు రోడ్డు దాటేందుకు వీలుగా సిమెంట్ పైపులు వేయించి, దానిపై గ్రావెల్ నింపించి రాకపోకలకు శాశ్వత సౌకర్యం కల్పించారు.గెలిచిన ప్రజాప్రతినిధులు కనీసం తమ వైపు కన్నెత్తి చూడకపోయినా, ఓడిపోయిన కుమార్ తమ కష్టాన్ని తీర్చడం పట్ల బొడ్డు వారి బజార్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సేవకు పదవులతో పనిలేదని నిరూపించిన తోగటి కుమార్ కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

గురువులు లేని సర్కారు బడులు..?

- బడిలో విద్యార్థులు..! పాలసీ మీటింగ్లలో గురువులు
- విద్యార్థులకు అందని ద్రాక్షగా ప్రభుత్వ చదువు
- ప్రవేట్ పాలసీలు, రియల్ ఎస్టేట్ బిజీలలో సర్కారు గురువులు
- ఇంతవరకు వివరణ ఇవ్వని ఖమ్మం డీఈఓ..?
- వివరణ ఇచ్చిన భద్రాద్రి డీఈఓ ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సర్కారు బడుల పరిస్థితి చూస్తే తల్లిదండ్రులకు కడుపు తరుక్కుపోతుంది. పిల్లలు బడికి పోతుంటే గురువులు మాత్రం పాలసీ మీటింగ్లు, రియల్ ఎస్టేట్ పనులు, తదితర పనులన్నీ పోతున్నారు. తీరా గురువులను చూస్తే కొత్తగూడెం, ఖమ్మం హైఫై ప్రవేట్ మీటింగ్లలో ప్రత్యక్షం కావడం గమనార్హం. పేదలు తన బిడ్డలను నమ్మకంతో సర్కారు బడికి పంపితే.. ఆ బిడ్డ సాయంత్రం వరకు గురువు కోసం ఎదురుచూసి ఇంటికి వచ్చే పరిస్థితి ఏర్పాడుతుంది. విద్యార్థులకు చదువే శాపంగా మారిందని తల్లిదండ్రులు కన్నీరు పెట్టడం అందరిని కలిచివేస్తుంది.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 12, ప్రజాజ్యోతి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరుపై తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు జోరుగా వస్తున్నాయి. పాఠశాల వేళల్లో కొందరు ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకుండా ఇతర ప్రవేట్ పాలసీలు, రియల్ ఎస్టేట్, తదితర కార్యకలాపాల్లో ఉన్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో పాఠ్యాంశాలు సకాలంలో పూర్తి కావడం లేదని, పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆందోళనగా ఉందని పేర్కొంటున్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే స్తోమత లేని కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడుతున్నాయని, అక్కడ సరైన బోధన అందడం లేదని దానికి తోడు కొందరు ఉపాధ్యాయులు కూడా పాఠశాలలకు రాకుండా ఉంటున్నారని వాపోతున్నారు. ఈ ఆరోపణలపై ఖమ్మం నుంచి ఇంతవరకు స్పష్టమైన వివరణ రాలేదని, భద్రాద్రిలో వివరణ వచ్చినా తదుపరి చర్యలపై స్పష్టత లేదని చెబుతున్నారు. హాజరుపై నిఘా పెంచి, విచారణ జరిపి నిజానిజాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బడిలో విద్యార్థులు..! పాలసీ మీటింగ్లలో గురువులు...

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల్లో విద్యార్థులు ఉంటే.. వారికి పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు మాత్రం విధుల్లో కనిపించడం లేదనే ఫిర్యాదులు జోరుగా అందుతున్నాయి. పాఠశాల వేళల్లో కొందరు బోధనా సిబ్బంది పాలసీ సమావేశాలు, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలు తరగతుల్లోనే ఉన్నా..పాఠ్యాంశాలు ముందుకు సాగడం లేదని వారు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని పేదల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రైవేట్ పాలసీలు, రియల్ ఎస్టేట్ బిజీలో సర్కారు గురువులు...

కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాల సమయంలోనే ఇతర వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమవుతున్నారనే ఆరోపణలు ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమయ్యాయి. ప్రైవేట్ పాలసీ వ్యవహారాలు, స్థలాల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన పనుల్లో వారు ఉంటున్నారని తోటి ఉపాధ్యాయులే చెబుతున్నారు. జీతం ప్రభుత్వం నుంచి తీసుకుంటూ.. సమయాన్నిమాత్రం బయటి పనులకు కేటాయిస్తున్నారని విమర్శలు జోరుగా వస్తున్నాయి. దీని వల్ల తరగతులు ఖాళీగా ఉంటున్నాయని, విద్యార్థులకు పాఠాలు లేక ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై ఇంతవరకు సరైన విచారణ జరిగినట్లు సమాచారం లేదని, చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని తల్లిదండ్రులు,విద్యార్థి సంఘ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

వివరణ ఇవ్వని ఖమ్మం డీఈఓ..? వివరణ ఇచ్చి మౌనం వహించిన భద్రాద్రి డీఈఓ..?

ఉపాధ్యాయుల హాజరుపై వస్తున్న ఫిర్యాదుల విషయంలో ఇరు జిల్లాల విద్యాశాఖ అధికారుల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లాలో ఈ అంశంపై ఇంతవరకు సంబంధిత అధికారి నుంచి స్పష్టమైన వివరణ వెలువడలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివరణ ఇచ్చినట్లు చెబుతున్నా.. ఆ తర్వాత తీసుకున్న చర్యలపై ఎలాంటి స్పష్టత లేదని తల్లిదండ్రులు ద్వారా తెలుస్తోంది. విచారణ ఏ దశలో ఉందో.. ఎవరిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలియడం లేదని వారు నిలదీస్తున్నారు. ఫిర్యాదులు వచ్చినా.. స్పందన లేకపోవడంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఇరు జిల్లా విద్యాశాఖ తక్షణమే స్పందించి, తీసుకున్న చర్యలను వెల్లడించాలని తల్లిదండ్రులు, సంఘ నాయకులు, పలు విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు.

పేద కుటుంబానికి అండగా అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్

► అనారోగ్య బాధితురాలికి రూ.10 వేల ఆర్థిక సాయం

ఇల్లందు, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధితులకు చేయూత అందించడమే లక్ష్యంగా అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది. అందులో భాగంగా పట్టణంలోని ఎల్బిఎస్ నగర్ కు చెందిన భూక్యా బద్రి కుమార్తె స్వాతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో స్పందించిన అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గురువారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సమయానికి అందించే చిన్న సహాయం సైతం వారి కుటుంబాలకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, అనారోగ్య బాధితులను గుర్తించి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించడమే అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. ట్రస్ట్ అందించిన సహాయంపై బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీ తేలుకుంట్ల రజినీకాంత్, కోశాధికారి పాబోలు మణికిరణ్, సభ్యులు యెలుగూరి నగేష్‌కుమార్, వనం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష విల్లంబులతో ఛలో హైదరాబాద్

■ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్

చర్ల, నవంబర్ 12: (ప్రజా జ్యోతి): ఆదివాసీల హక్కుల సాధన కోసం డిసెంబర్ 9న హైదరాబాద్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలోని తుడుం దెబ్బ కార్యాలయం ఎదుట ఆదివాసీ యుద్ధవీరుడు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఛలో హైదరాబాద్ డిసెంబర్ 9 కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో అక్రమంగా చేరిన వలస లంబాడీల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న నిర్వహించనున్న ఆదివాసీల భారీ బహిరంగ సభకు అనుమతులు ఎలా ఇస్తారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని లంబాడీ నాయకులు హెచ్చరించడం సరికాదన్నారు. ఆదిమ ఆదివాసీ తెగలను కించపరిచేలా అణచివేసేలా మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా లక్షలాది విల్లంబులతో హైదరాబాద్‌కు చేరుకుని ఆదివాసీల హక్కుల విషయంలో తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల పక్షాన ఉందా ఇతరుల పక్షాన ఉందా అనేది తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ అధికారుల దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన అధికారులే అక్రమ కేసులు నమోదు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టేందుకు తుడుం దెబ్బ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.గోదావరి నదిపై నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సుమారు 82.5 లక్షల ఎకరాల మైదాన ప్రాంతాలకు సాగునీరు అందిస్తూ మూడు పంటలు పండిస్తున్నారని అదే గోదావరి ఒడ్డున ఉన్న ఆదివాసీ గూడాలకు కనీసం తాగునీరు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి ఇసుకను లక్షల టన్నుల కొద్దీ తరలించుకుపోతున్నప్పటికీ ఆదివాసీలు



తమ అవసరాల కోసం ఒక ట్రాక్టర్ ఇసుక తీసుకెళ్లాలన్నా ఆంక్షలు విధించడం అన్యాయమన్నారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి వేలాది మెగావాట్ల విద్యుత్ మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ నేటికీ అనేక గూడాలకు విద్యుత్, రహదారి సౌకర్యాలు లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ డీఎస్సీ విధానం అమలులో ఉండేదని ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా బదిలీలు, పదోన్నతులు జరిగేవని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం కారణంగా ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పరిధిలోని 29 శాఖల్లో ఆదివాసీలకు న్యాయంగా దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు, సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కోరం భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ మోడెం సాగర్, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, మండల కార్యదర్శి అలెం కిషోర్, పూనెం రాంబాబు, సీతారాములు, సంతోష్, మడప అనిల్, సోషల్ మీడియా ప్రతినిధి ఇరుప అరుణ్ తేజ్ పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ మంజూరు ఆర్డర్ కాపీలు అందజేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

- లక్ష్మీదేవి పల్లి మండల లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ పత్రాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే
- ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేపించిన గడ్డి గుట్ట పంచాయతీ సర్పంచ్ సంతోష్



లక్ష్మీదేవి పల్లి ,నవంబర్ 12,ప్రజా జ్యోతి: కొత్తగూడెం క్లబ్ లో జరిగిన నూతన చేయూత పెన్షన్ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేనీ సాంబ శివరావు ఆధ్వర్యంలో చేయూత పెన్షన్లు వికలాంగుల మరియు వితంతూవు లకు పెన్షన్లు మంజూరు ఆర్డర్ కాపీలు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఎంఎల్ఏ కూనంనేనీ శాంబశివరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్ని కల్లో భాగంగా ఇచ్చిన హామీ నెరవేర్చడం జరిగింది అదేవిధంగా సదరం క్యాంపు ద్వారా ఇంకా ఎవరైనా మిగిలి ఉన్న మరల అవకాశం వస్తుంది ఉప యోగించుకోవాలని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరి గింది . చేయూత పెన్షన్ కార్యక్రమంలో భాగంగా 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఇవాళ లక్ష్మీదేవి పల్లి మండలం వాసు లకు మంజూరు ఆర్డర్ కాఫీలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా గడి గుట్ట పంచాయతీ సర్పంచ్ బోడ సంతోష్ మాట్లాడుతూ ప్రత్యేకమైన చొరవ తీసుకొని తన పని మాదిరిగా ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి పెన్షన్ అందాలి అనే ఉద్దేశంతో లక్ష్మీదేవి పల్లి మండలంలో గడ్డి గుట్ట నుంచి ఎక్కువ పెన్షన్ మంజూరు రావడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా , కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్సింగ్ ,గడ్డి గుట్ట సర్పంచ్ బోడా సంతోష్ ,సిపిఐ పార్టీ గడ్డి గుట్ట సెక్రెటరీ లావుడ్యా రాము ,గడ్డిగుట్ట పంచాయతీ కార్యదర్శి శ్రీజ , అలాగే DRDA డిపిఓ, పంచాయతీరాజ్ డిపిఓ , జెడ్పి సీఈఓ , ఎంపీడీవోలు ,ఎంపిఓ లు ఆర్డీవోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

సారపాకలో పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటుకు ఎస్పీ సానుకూలం

- స్థానిక పరిస్థితులు, ప్రజల భద్రతపై ఎస్పీకి వివరించిన సర్పంచ్ కిషోర్ నాయక్



కొత్తగూడెం ,నవంబర్ 12, ప్రజా జ్యోతి : సారపాకలో పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు జిల్లా పోలీసు యంత్రాంగం సానుకూలంగా స్పందించింది. స్థానిక ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అవుట్‌పోస్టు అవసర మని సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను సర్పంచ్ కిషోర్ నాయక్ కలిసి అవుట్‌పోస్టు ఏర్పాటుపై చర్చించారు. సారపాకలో పోలీసు నిఘా, భద్రత మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని వివరించారు. స్థానికంగా పోలీసుసిబ్బంది అందుబాటులో ఉంటే ప్రజలకు ఫిర్యాదులు చేసేందుకు, సమ స్యలపై తక్షణమే స్పందన పొందేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. సర్పంచ్ విజ్ఞప్తిపై ఎస్పీ రోహిత్ రాజ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అవుట్‌పోస్టు ఏర్పాటు ప్రతిపాదన కార్యరూపం దాల్చితే సారపాకతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కానున్నాయి. ఈ నేపథ్యంలో అవుట్‌పోస్టు ఏర్పాటుకు ఉన్నతాధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- పాలా..? విషమా..? ప్రజల ప్రాణాలతో వ్యాపారుల చెలగాటం...
- నీళ్లు, పౌడర్‌తో పాలు.. తాగేది పాలో.. రసాయనమో..?
- టీ షాపుల్లో కల్తీ టీ.. పట్టించుకోని అధికారులు...
- కల్తీ పాలకు బలవుతున్న ప్రజారోగ్యం...
- తనిఖీలు లేవు.. భయం లేదు.. మణుగూరు లో కల్తీ రాజ్యం...



మణుగూరులో విచ్చలవిడిగా ...

కల్తీ పాల దందా..!

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు, ప్రజాజ్యోతి

మణుగూరు పట్టణంలో కల్తీ పాల వ్యవహారం కలకలం రేపు తోంది. స్వచ్ఛమైన పాల పేరిట జరుగుతున్న మోసం వెలుగు చూస్తోంది. ఐదు లీటర్ల పాలను నీరు పోసి పదిహేను లీట ర్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు పట్టణంలో ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. పాలు చిక్కగా, తెల్లగా కనిపించేందుకు పౌడర్, పాడి పదార్థాలు కలుపుతున్నట్లు ప్రజలు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి తరలివ స్తున్న పాల ప్యాకెట్ల నాణ్యతపై కూడా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు, చాయ్ దుకాణాల్లో ఇదే పాలను వినియోగిస్తున్నట్లు తెలు స్తోంది. కల్తీ పాల సేవనంతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పూర్వం ప్రతి ఇంటి ముందు ఆవు అంబా అంటూ పలకరించేది. వేకువ జామున గేదె పాలు పితికి ఇంటింటికీ తిరిగే ఇచ్చే వారిపై ప్రజలకు అపార మైన నమ్మకం ఉండేది. కానీ కాలం మారింది.. ఆ నమ్మకం స్థానంలో ఇప్పుడు ప్యాకెట్టు వచ్చి చేరింది. తెల్లవారగానే దుకాణాల ముందు పేరుకుపోతున్న ప్యాకెట్లను చూసి జనం ఇదే శ్రేష్ఠమని భావిస్తున్నారు. కానీ ఆ ప్యాకెట్టు లోపల ఏముందో తెలుసుకునే ప్రయత్నం ఎవరూ చేయ లేకపోతున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి ఉదయం అదే ప్యాకెట్టుతో మొదలవుతోంది. చాయ్ దుకాణాల్లో కుండలో మరిగే ద్రవం చూసి జనం దానిని క్షీరమని నమ్ముతున్నారు. వాస్తవం ఏమిటో తెలిస్తే ఆ నమ్మకం బద్దలవుతుందని స్థానికులు చెవులు కొరుక్కుంటు న్నారు.

కల్తీ పాలు.. ప్రజల ప్రాణాలకే ముప్పు...

మణుగూరు పట్టణంలో ప్రతి రోజు ఇళ్లకు చేరే పాలు స్వచ్ఛమైనవి కావన్న అనుమానం ఇప్పుడు బలంగా బలపడుతోంది. పాడిరైతుల వద్ద నుంచి వచ్చే అసలు పాలకు నీటిని కలిపి పరిమాణం పెంచుతు న్నారని ఆరోపణలు కూడా వస్తు న్నాయి. పాలు మందంగా కనిపించేం దుకు పాల పొడి, ఇతర తెల్లని పదా ర్థాలు కలుపుతున్నారని తెలుస్తోంది. పాలను మరిగించినప్పుడు వస్తున్న వింత వాసన, అడుగున పేరుకుం టున్నమడ్డి ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఆంధ్ర నుంచి వచ్చే పాల ప్యాకెట్లలో కూడా ఇదే తంతు సాగుతోందని స్థానికులు వాపోతు న్నారు. చిన్న పిల్లలు తాగే పాలలో కూడా కల్తీ జరుగుతుండటం అంద రినీ కలవరపెడుతోంది. పాల కోసం ఖర్చు పెడుతున్న డబ్బుకు సరైన పాలు అందడం లేదని కొందరు గృహిణులు వాపోతున్నారు. ఈ కల్తీ పాల వల్ల కడుపు నొప్పి, విరేచనాలు, జ్వరం వంటి రోగాలు పెరుగుతున్నా యని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక నైనా పాల నమూనాలను పరీక్షించి నిజం తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పాలలో నీళ్లు, పౌడర్.. తాగుతున్నది పాలా..? కల్తీనా..?

పాల వ్యాపారంలో కొందరు పాలకు నీటిని కలపడాన్ని ఒక పద్ధతిగా మార్చుకున్నారని ప్రజల నుంచి గట్టిగా వినపడుతోంది. ఒక 10 లీటర్ల పాలకు మరో 20 లీటర్ల నీటిని కలిపి 30 నుంచి 40 లీటర్లుగా అమ్ముతు న్నారన్న మాట మార్కెట్ లో వినిపి స్తోంది. నీళ్లు కలిపిన పాలు పల్చగా ఉంటాయని తెలియకుండా ఉండేం దుకు పాల పొడి, పౌడర్ ని కలుపుతు న్నారని స్థానిక జానానికి తెలిసిపో యింది. పొడి కలపడం వల్ల పాలు తెల్లగా, చిక్కగా కనిపించి జనం నమ్ముతున్నారని పలువురు అనకోస్తు న్నారు. ఇంట్లో పాలు విరిగిపోవడం, పెరుగు సరిగా తోడుకోకపోవడం కూడా కల్తీకే నిదర్శనమని కొందరు మహిళలు చెబుతున్నారు. పిల్లలకు తాగించే పాలలో ఇలా చేయడం దారుణమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాల ను కొనేట ప్పుడువాసన చూసి, రుచి చూసికొనా లని ఆరోగ్య నిపుణులు సూచిస్తు న్నారు.

తనిఖీలు చేయండి.. పాల నమూనాలు పరీక్షించండి...

పాలలో కల్తీ జరుగుతున్నా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయకపో వడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఉదయం పూట దుకాణాలకు వచ్చే పాల వాహనాలను ఎవరూ తనిఖీ చేయడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి దుకాణం నుంచి పాల నమూనాలు తీసి ప్రయోగశా లకు పంపాలని డిమాండ్ చేస్తు న్నారు. పాలలో నీరు, పౌడర్, రసా యనాలు ఎంత ఉన్నాయా అనేది పరీ క్షలోనే తేలుతుందని ఒక పక్క వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో తని ఖీలు లేకపోవడంతో కల్తీ వ్యాపారు లకు భయం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఆహార భద్రతా అధికారులు వెంటనే రంగం లోకి దిగాలని, కల్తీ చేసినట్లు తేలిన వారి దుకాణాలను మూసివేసి, లైసె న్సులు రద్దు చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ వస్తోంది.



వనవాసీ విద్యార్థులకు దాతల చేయూత





చర్ల, నవంబర్ 12:(ప్రజా జ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందించడం ఎంతో సంతోషకరమని వనవాసీ కళ్యాణ పరిషత్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ అన్నారు. గుంటూరుకు చెందిన నల్లూరి ఉదయలక్ష్మి కుటుంబ సభ్యులు తమ సేవాభావంతో విద్యార్థులకు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.ఉదయలక్ష్మి భర్త నల్లూరి సుబ్బారావు వర్ధంతిని పురస్కరించుకొని వారికుమారులు బాబ్జి,నాగార్జున చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయం, శబరి బాలికా విద్యార్థి నిలయాలకు 50 కిలోల బియ్యంతో పాటు విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఉదయలక్ష్మి కుటుంబం మొదటి నుంచి సేవాభావంతో పలు కార్యక్రమాలు చేపడుతూ, ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయానికి విరాళాలు అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకుంటోందని అన్నారు.విద్యార్థి నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి తన పిన్ని ఉదయలక్ష్మి కుటుంబం ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులు తమకు లభిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని క్రమశిక్షణతో చదువుతూ పట్టుదలతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా సంఘటనా కార్యదర్శి కోరెం రామారావు,కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ,సహ కోశాధికారి వేముల పల్లి ప్రవీణ్ బాబు, శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూప రాణి,సహ కార్యదర్శి బుటారి సుజాత, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, సున్నం రాజేష్,ప్రముఖ్‌లు సంతోష్,వరలక్ష్మి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



చర్ల, నవంబర్ 12(ప్రజాజ్యోతి): ఈ నెల 15 నుంచి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం చర్ల మండల కేంద్రంలో జాతీయ మహాసభల బహిరంగ సభ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చారిత్రక నేపథ్యం కలిగిన నల్గొండ గడ్డపై జాతీయ మహాసభలు నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా నాలుగు వేల మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని దేశంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో చేపట్టాల్సిన సమరశీల పోరాటాలకు ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు వివరించారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ మోదీ ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో జరుగుతున్న జాతీయ మహాసభల్లో వ్యవసాయ రంగ పరిరక్షణ,రైతుల ప్రయోజనాల సాధన కోసం కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు చింతూరి వెంకటరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, పొడుపుగంటి సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ, బి. నవీన్, వరలక్ష్మి, శ్యామల చంద్రం, కొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పైసలు చెల్లించినా.. పూర్తికాని ఇందిరమ్మ ఇల్లు!

- కాంట్రాక్టర్ చేతిలో లబ్ధిదారుల ఇక్కట్లు
- ముందస్తుగా ఒప్పందం చేసుకున్న నగదు వసూలు
- ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని కోరిన పట్టించుకోని వైనం
- అధికారుల జోక్యం చేసుకుని న్యాయం చేయాలని లబ్ధిదారురాలి వేడుకోలు



ఇల్లందు, నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. ఇంటి నిర్మాణ బాధ్యతలు తీసుకున్న కాంట్రాక్టర్లు ముందస్తుగా ఒప్పందం చేసుకున్నమొత్తాన్నిపూర్తిగా వసూలు చేసుకుని, నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలియక కాంట్రాక్టర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇల్లందు పట్టణంలోని 8వ వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు గంగావత్ లలిత మాట్లాడుతూ తన ఇంటి నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించి, ముందస్తుగా ఒప్పందం చేసుకున్న మొత్తాన్ని చెల్లించినప్పటికీ ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన పనులు పూర్తి చేయాలని పలుమార్లు కాంట్రాక్టర్‌ను కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మఇంటిపథకాన్ని ఆసరాగా చేసుకుని కొందరు కాంట్రాక్టర్లు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అప్పులు చేసి, కూలీ పనులు చేసుకుంటూ ఇంటి నిర్మాణం కోసం చెల్లించిన డబ్బులు తీసుకున్నా తమకు పూర్తిస్థాయి ఇల్లు దక్కకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటి నిర్మాణ వ్యవహారంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, కాంట్రాక్టర్‌కు చెల్లించిన నగదు,జరిగిన నిర్మాణపనులు,మిగిలిన పనుల వివరాలను పరిశీలించి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేదల సొంతింటి కలను మధ్యలోనే నిలిపివేస్తున్న కాంట్రాక్టర్ల వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇడమయ్యకు రూ.50 వేల ఆర్థిక సాయం



చర్ల, నవంబర్ 12(ప్రజా జ్యోతి): ప్రమాదంలో రెండు కాళ్లు,చేతులు కోల్పోయిన బక్కచింతలపాడు గ్రామానికి చెందిన మడకం ఇడమయ్యకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అండగా నిలిచింది. ప్రమాదంలో అవయవాలు కోల్పోయిన ఇడమయ్య పరిస్థితిని వివిధ వార్తాపత్రికల ద్వారా తెలుసుకున్న అధికారులు గతంలో ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను అందించారు.ఈ క్రమంలో తన జీవనోపాధి కోసం ఆర్థిక సాయం అందించాలని ఇడమయ్య చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా సంక్షేమ అధికారి ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం చర్ల మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారిణి రేవతి ఇడమయ్యకు రూ.50 వేల చెక్కును అందజేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం, అధికారులు అండగా నిలవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా కార్తీక మాస అన్న సమారాధన



భద్రాచలం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో కార్తీక మాసం తొలి గురువారాన్ని పురస్కరించుకొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు డాక్టర్ రేపాక నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2,500 మంది భక్తులకు భోజనాలు అందించారు. అయ్యప్ప స్వాములు, సాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు సతీమణి స్వర్ణకుమారిని ఆలయ చైర్మన్ కొమ్మినాపల్లి ఆదినారాయణ శాలువాతో సత్కరించి, బాబా వారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, సభ్యుడు చారగుండ్ల సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌కు జగన్నాధపురం విద్యార్థుల ప్రాజెక్టు ఎంపిక

- ఉల్లిపాయ, వెల్లుల్లి పొట్టులతో పర్యావరణహిత బయోషీట్ల తయారీ
- ప్లాస్టిక్ కాలుష్యానికి ప్రత్యామ్నాయంగా వినూత్న ఆవిష్కరణ



పాల్వంచ, నవంబర్ 12, ప్రజాజ్యోతి: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా జగన్నాధపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆరు ప్రాజెక్టుల్లో జగన్నాధపురం విద్యార్థుల ప్రాజెక్టు చోటు దక్కించుకోవడం విశేషం. ఇటీవల ఆనందకనే ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో 107 ప్రాజెక్టులు పాల్గొనగా, వాటిలో ఆరు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.ప్లాస్టిక్ కాలుష్యానికి ప్రత్యామ్నాయంగా ఉల్లిపాయ, వెల్లుల్లి పొట్టుల వంటి సేంద్రీయ వ్యర్థాలను ఉపయోగించి పర్యావరణహిత బయోషీట్లను తయారు చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.వీటితో కవర్లు,గ్రీటింగ్ కార్డులు,వివిధరకాల వినియోగ వస్తువులను తయారు చేసుకోవచ్చని విద్యార్థులు తమ ప్రాజెక్టు ద్వారా వివరించారు.ఈ బయోషీట్ల ప్రత్యేకత ఏమిటంటే..ఉల్లిపాయ,వెల్లుల్లి పొట్టుల్లో సహజసిద్ధమైన యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబియల్ లక్షణాలు కలిగిన సమ్మేళనాలు ఉండటంతో పాటు, నీటిని పీల్చుకునే సామర్థ్యం కూడా ఉంటుందని విద్యార్థులు పేర్కొన్నారు. సేంద్రీయ వ్యర్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, వ్యర్థాల నుంచి సంపద సృష్టించవచ్చని ఈ ప్రాజెక్టు చాటిచెబుతోంది.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, స్థిరమైన పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే తమ ప్రాజెక్టు లక్ష్యమని విద్యార్థులు తెలిపారు.ఈ వినూత్న ప్రాజెక్టును జగన్నాధపురం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పాటి మనోజ్, నునావత్ రామ్ చరణ్ రూపొందించారు. వీరికి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని బి. దుర్గా శైలజ గైడ్ టీచర్‌గా వ్యవహరించారు.విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలి

► నిజమైన నిరుపేదలకే ఇళ్లు మంజూరు చేయాలి – టీడీపీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు



అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 12, (ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో నిజమైన అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తూ పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల కేటాయింపులో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పాత్రకు తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పించాలని, అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల పట్ల సమానంగా వ్యవహరించాలని అన్నారు. గతంలో అర్హత లేని కొంతమందికి ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఇల్లు నిర్మించుకునే స్థోమత లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని సూచించారు. కేవలం జాబితాల ఆధారంగా కాకుండా లబ్ధిదారుల జీవన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి పక్షపాతం, రాజకీయ జోక్యానికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని పానుగంటి రామారావు విజ్ఞప్తి చేశారు.

వెంకటాపురం వద్ద రహదారి మూసివేత

► సీతారామ కాలువ పనులతో వాహనాల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం

► ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాలని ఏఈ రంజిత్ కుమార్ సూచన



అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 12, (ప్రజాజ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండలంలోని వెంకటాపురం గ్రామం వద్ద సీతారామ కాలువ పనుల్లో భాగంగా రహదారి, వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నందున ఆ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ రంజిత్ కుమార్ తెలిపారు. వెంకటాపురం రహదారి వైపు ప్రయాణించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పెంట్లం–భాస్కరపురం–యాతలకుంట మీదుగా రేగళ్లపాడు వైపు వెళ్లాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు తదితర వాహనాల డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా రహదారులపై పశువులు సంచరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదలకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు.

బిఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

- ఈపీఎస్ 95 పెన్షనర్లకు రూ.7,500 కనీస పింఛను ఇవ్వాలి
- భారతీయ మజ్దూర్ సంగ్ జిల్లా కన్వీనర్ అశోక్ రెడ్డి



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12,(ప్రజాజ్యోతి) ఈపీఎఫ్ 95 పెన్షనర్లకు రూ 7 వేల 500 కనీస పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సాంగ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సంఘ నాయకులు అశోక్ రెడ్డి , లీల కృష్ణ యాదవ్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఈపీఎస్ పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం ఉన్న కనీస నెలవారీ పింఛను రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేశారు, . ఉద్యోగ జీవితమంతా దేశ ఆర్థికాభివృద్ధికి,పారిశ్రామిక ప్రగతికి తమ జీవితాలను అంకితం చేసిన కార్మికులు పదవీ విరమణ అనంతరం కనీస జీవన అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉండటం అత్యంత విచారకరమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ పెన్షనర్లకు అందుతున్న పింఛను మాత్రం వారి అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని అన్నారు, దేశవ్యాప్తంగా సుమారు 81.48 లక్షల మంది ఈపీఎస్ పెన్షనర్లు ఉండగా, వారిలో దాదాపు 73.55 లక్షల మంది నెలకు రూ. 3,000 లోపు పింఛను పొందుతున్నట్లు తెలిపారు. పెన్షనర్ల జీవన పరిస్థితులను ఇది స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. రూ.3,000 పెంపుతో సమస్యకు పరిష్కారం లభించదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 19వ తేదీన కేంద్ర కార్మిక శాఖ , ఈపీఎఫ్ ట్రస్టీ బోర్డు సమావేశం జరగనున్న నేపథ్యంలో, ఈపీఎస్ కనీస పింఛనును రూ.3,000కు పెంచే అంశంపై నిర్ణయం వెలువడే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయని పి.లీలా కృష్ణ పేర్కొన్నారు. అయితే కేవలం రూ.3,000కు పెంచడం ద్వారా పెన్షనర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించదని, ఇలాంటి పరిమిత పెంపును బీఎంఎస్ అంగీకరించదని స్పష్టం చేశారు. ఈపీఎస్ 95 పెన్షన్ బీఎంఎస్ పోరాటంతోనే ప్రారంభమైందని, ఆనాడు అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై బీఎంఎస్ ఒత్తిడితోనే 2014లో కనీస పెన్షన్ రూ.1,000 చేశారని, అప్పటినుంచి రూ.7,500 కనీస పెన్షన్ పెంపు కోసం విరామమెరుగని పోరాటాలు బీఎంఎస్ చేస్తోందని తెలిపారు. కనీస పెన్షన్ పెంపు కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ నిరంతరంగా పోరాటాలు, ఉద్యమాలు, ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరుపుతూ వస్తోందని గుర్తుచేశారు.పెన్షనర్లకు తాత్కాలిక ఉపశమనం కలిగించే పెంపు కాకుండా, వారి వృద్ధాప్య జీవితానికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా కనీస పింఛనును రూ.7,500కు పెంచడంతో పాటు కరువు భత్యం డి ఎ అందించాల్సిందేనని డిమాండ్ చేశారు.బీఎంఎస్ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలనీ డిమాండ్ చేశారు, కార్మికుల హక్కుల కోసం... పెన్షనర్ల జీవనం కోసం బిఎంఎస్ నిరంతరం పోరాడుతుందనీ అన్నారు, ఈనెల 19న ఢిల్లీలో జరిగే ఈపీఎఫ్ఓ సమావేశాల్లో కనీస పింఛన్లు 7500 వరకు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

గాంధీనగర్-2లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శ్రీకారం

- భూమిపూజ నిర్వహించిన సర్పంచ్ కిషోర్ నాయక్..
- గ్రామాభివృద్ధికి సంస్థల సహకారం అభినందనీయం

బూర్గంపహాడ్,నవంబర్ 12 (ప్రజా జ్యోతి): సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్–2లో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.చిన్నారులకు మెరుగైన విద్య,పౌష్టికాహారం,ఆరోగ్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కిషోర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం,ప్రాథమిక విద్య,గర్భిణులు,బాలింతలకు అవసరమైన సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గాంధీనగర్–2లో నూతన భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక చిన్నారులు,మహిళలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని,ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని అన్నారు.ముఖ్యంగా ఐటీసీ ఎమ్మెస్కే అనుబంధ వాష్ ఇన్‌స్టిట్యూట్ సంస్థలు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కొనియాడారు.భవిష్యత్తులోనూ గ్రామ ప్రజల సంక్షేమం,అభివృద్ధికి తమ పాలకవర్గం తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషోర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి జి.రవికుమార్,పాలకవర్గ సభ్యులు,మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి,ఐసీడీఎస్ సూపర్వైజర్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఐటీసీ ఎమ్మెస్కే ప్రతినిధి జయప్రకాష్, గీత, వాష్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి బాలకృష్ణ, సంస్థ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి


- సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు షేక్ ఉమర్



ములకలపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి): ములకలపల్లి మండలంలోని గుట్టగూడెం గ్రామంలో అమరవీరులు వంకా వీరస్వామి, దుబ్బ బోడప్పల వర్ధంతి సభలు వంకా సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్.కె. ఉమర్ మాట్లాడుతూ.. అమరవీరులు వంకా వీరస్వామి, దుబ్బ బోడప్ప ఆశయ సాధన కోసం ప్రజలు ఐక్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.పోడు భూముల రక్షణ,హక్కుల సాధన కోసం వారు నిరంతరం పోరాటాలు సాగించారని తెలిపారు. ఆదివాసీల పోరాటాలకు అండగా నిలిచి వందలాది ఎకరాల పోడు భూములు వారికి దక్కేలా ఉద్యమించారని గుర్తుచేశారు. పార్టీ, ప్రజల కోసం నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పనిచేసిన వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు.అనంతరం కమలాపురం గ్రామంలో బత్తుల నాగరాజు అధ్యక్షతన చలమన్న, సరస్వతిల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, హక్కుల సాధనతో పాటు ఆదివాసీల రక్షణ కోసం పోరాడి అమరులైన చంద్రపుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, చలమన్న, సోయం గంగులు తదితరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సావాల్ల ఆదినారాయణ, భాస్కర్, రమేష్, రైతు కూలీ సంఘం మండల అధ్యక్షుడు మడి చంద్రం, కొర్రి లక్ష్మి, పెద్దమ్మ, లక్ష్మి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పర్యాటకానికి ఎంపీ రఘురాం రెడ్డి చేయూత

- శ్రీనివాసగిరికి రూ.50 లక్షలు
- ఎకో టూరిజం అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు
- పాల్వంచలోని శ్రీనివాసగిరి ఈస్ట్ బీట్ లో కిలోమీటరు మేర ఫుట్‌పాత్‌లు, నడకదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబరు 12,(ప్రజాజ్యోతి) పాల్వంచలోని శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎకో టూరిజం అభివృద్ధికి తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.50 లక్షలు కేటాయించారు. ఈ మేరకు 2026–27 ఆర్థిక సంవత్సరానికిసంబంధించిరెండుఅభివృద్ధిపనులకు రూ.25 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ.. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు అందజేశారు. పాల్వంచ లోని శ్రీనివాసగిరి ఈస్ట్‌బీట్ ప్రాంతంలో రెండు కిలోమీటర్ల మేరకు ఫుట్‌పాత్‌లు, పాదచారుల నడకదారుల నిర్మాణానికి ఈ నిధులను వినియోగించనున్నారు. ప్రకృతి అందాల నడుమ ఆధ్యాత్మికతను పర్యాటకంతో అనుసంధానిస్తూ శ్రీనివాసగిరిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నలక్ష్యంతో ఈ ప్రతిపాదనలు రూపొందించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పర్యాటక శాఖ అధికారుల సహకారంతో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఎంపీ ల్యాడ్స్ నిధులతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తొలి అడుగు పడనుంది. శ్రీనివాసగిరి ప్రాంతానికి పర్యాటకుల తాకిడి పెరిగేలా, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించేందుకు అనువైన వసతులు కల్పించేందుకు ఈ పనులు దోహదపడనుండడంతో.. ఎంపీ రఘురాం రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పెట్రోల్ బంకులో నిబంధనలకు పాతరా?

- ప్రైవేట్ కంపెనీ ట్యాంకర్లకు ఇష్టారాజ్యంగా ఇంధన సరఫరా!
- బల్క్ లోడింగ్‌కు అనుమతులు ఉన్నాయా? ఫారం, లైసెన్సులపై అనుమానాలు!
- 2,500 లీటర్ల వరకు పోయవచ్చంటూ అధికారి సమాధానం.. నిబంధనలపై ప్రశ్నలు!



అశ్వాపురం: నవంబర్ 12,ప్రజాజ్యోతి అశ్వాపురం మండలం పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలకు నిర్దిష్ట నిబంధనలు ఉన్నప్పటికీ, వాటి అమలు విషయంలో అధికారులు ఎంతవరకు పర్యవేక్షణ చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అశ్వాపురం మండల పరిధిలోని ఓ పెట్రోల్ బంకులో ప్రైవేట్ కంపెనీకి చెందిన ట్యాంకర్‌కు పెట్రోల్ నింపినట్లు తెలిసిన ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా పెట్రోల్ బంకుల్లో వాహనాలకు ఇంధనం నింపడం జరుగుతుంది. అయితే ప్రైవేట్ కంపెనీలకు చెందిన ట్యాంకర్లలో బల్క్‌గా పెట్రోల్ నింపడానికి సంబంధిత బంకుకు ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? బంకు నిర్వహణకు ఉన్న సాధారణ లైసెన్స్‌తోనే ఇలాంటి కార్యకలాపాలు నిర్వహించవచ్చా? బల్క్ లోడింగ్ కోసం PESO అనుమతి, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి కాదా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. యజమానిని ప్రశ్నిస్తే.. అన్ని అనుమతులు ఉన్నాయంటూ సమాధానం! ఈ వ్యవహారంపై పెట్రోల్ బంకు యజమానిని ప్రశ్నించగా.. తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని సమాధానం చెప్పినట్లు సమాచారం. అయితే ఆ అనుమతులు ఏవి? బంకు లైసెన్స్‌లో బల్క్ లోడింగ్‌కు అనుమతి ఉందా? ప్రైవేట్ ట్యాంకర్‌కు పెట్రోల్ నింపేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకున్నారా? ట్యాంకర్‌కు అవసరమైన రవాణా లైసెన్స్ ఉందా? అనే వివరాలు మాత్రం స్పష్టంగా తెలియాల్సి ఉంది. అధికారికి ఫోన్ చేస్తే 2,500 లీటర్ల వరకు పోయవచ్చట! ఈ విషయంపై సంబంధిత అధికారికి ఫోన్ చేసి వివరణ కోరగా..2,500లీటర్ల వరకు పెట్రోల్ పోయవచ్చని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే ఏ నిబంధన ప్రకారం ఈ పరిమితిని చెబుతున్నారు? 2,500 లీటర్ల వరకు అనుమతి ఉంటే ఆ పెట్రోల్‌ను ఏ రకమైన ట్యాంకర్‌లో నింపాలి? అందుకు అవసరమైన భద్రతా ప్రమాణాలు ఏమిటి? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. PESO నిబంధనలు ఏమి చెబుతున్నాయి? పెట్రోలియం రూల్స్ 2002 ప్రకారం ట్యాంకర్‌లో బల్క్‌గా పెట్రోలియం ఉత్పత్తులను లోడ్ చేయడానికి సంబంధించి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. రూల్ 76 ప్రకారం ట్యాంకర్‌లో పెట్రోలియం లోడింగ్, అన్‌లోడింగ్ చేయాలంటే సంబంధిత ప్రాంగణానికి అవసరమైన లైసెన్స్‌తో పాటు అనుమతులు ఉండాలి. ట్యాంకర్‌కు అవసరమైన లైసెన్స్‌లు, భద్రతా ప్రమాణాలు కూడా పాటించాలి. మరి అశ్వాపురం మండల పరిధిలోని సదరు పెట్రోల్ బంకుకు బల్క్ లోడింగ్ అనుమతి ఉందా? ట్యాంకర్‌కు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉందా? ఈ వ్యవహారంపై PESO అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది. అధికారుల తనిఖీలు ఎక్కడ? పెట్రోల్ వంటి అత్యంత ప్రమాదకరమైన ఇంధనాన్ని ట్యాంకర్లలో నింపే వ్యవహారంలో చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా భారీప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది.అయినప్పటికీ అనుమతులు, భద్రతా ప్రమాణాలు, బల్క్ లోడింగ్ ఏర్పాట్లపైస్పష్టతలేకుండా కార్యకలాపాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అశ్వాపురం మండల పరిధిలోని సదరు బంకు లైసెన్స్, PESO అనుమతులు, ట్యాంకర్ రవాణా పత్రాలు,బల్క్ లోడింగ్‌కు సంబంధించిన అనుమతులను పరిశీలించాలి. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు ఉన్నాయంటే పత్రాలు చూపించాలి.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలి

- సీజీఆర్ఎఫ్ చైర్మన్ కె. మాధవరావు



ములకలపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్, టెక్నికల్ మెంబర్ కె. మాధవరావు అధికారులకు సూచించారు. గురువారం ములకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించగా, ఫైనాన్స్ మెంబర్ ఎస్.ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ, ములకలపల్లి మండలాల పరిధిలోని వివిధ గ్రామాలనుంచివచ్చిన వినియోగదారులు విద్యుత్ బిల్లులు, సరఫరాలో అంతరాయాలు, మీటర్ల సమస్యలు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారుల నుంచి మూడు ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో విద్యుత్ శాఖ ఏఈ బోయపాటి నరేష్ ఆధ్వర్యంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని పలువురు సర్పంచులు, రైతులు కొనియాడారు. ఈ మేరకు ఉత్తమ సేవలు అందిస్తున్న ఏఈతో పాటు విద్యుత్ శాఖ అధికారులను స్థానిక సర్పంచులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జి. మహేందర్, డీఈ జె. బద్రు పవార్, ఎస్ఏఓ శ్రీధర్, ఏడీఈ కె. రాంప్రసాద్, ఏఈ బోయపాటి నరేష్, సబ్ ఇంజినీర్ సీహెచ్. శ్రీను, మండల సర్పంచులు ,కోర్సా చంద్రలేఖ, కోర్సా ఆదిలక్ష్మి, సోడే చైతన్య, తుర్రం శ్రీనివాస్, ధర్మ, పువ్వాల లాలితారావు, రైతులు మేకల వెంకన్న, కరుటూరి కృష్ణ, దేవస్వామి, నాగేశ్వరరావు, విద్యుత్ వినియోగదారులు, రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

- పెండింగ్ బిల్లులు, ఆర్థిక ఇబ్బందులపై చర్చించేందుకు పాల్వంచలో జిల్లా కాంట్రాక్టర్ల సమావేశం
- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయం
- కాంట్రాక్టర్ యర్రంశెట్టి ముత్తయ్య

పాల్వంచ, నవంబర్ 12, ప్రజాజ్యోతి:జిల్లాలోని వివిధ శాఖల్లో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా శుక్రవారం పాల్వంచలో జిల్లా కాంట్రాక్టర్ల సమావేశం నిర్వహించనున్నట్లు కాంట్రాక్టర్ యర్రంశెట్టి ముత్తయ్య తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి అన్ని శాఖల్లో పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లందరూ ఈ సమావేశానికి హాజరై తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పాల్వంచ–జగన్నాధపురంలోని పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలో ఉన్న పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లుల సమస్యలు, సంబంధిత శాఖల అధికారులతో ఎదురవుతున్న ఇబ్బందులు, కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైతే సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ...సమావేశం అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్‌ను కలిసి కాంట్రాక్టర్ల సమస్యలను వివరించడంతో పాటు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారం కాకపోతే కాంట్రాక్టర్ల వ్యవస్థ మనుగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలపై కాంట్రాక్టర్లు స్వయంగా స్పందించి తమ హక్కుల కోసం గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు.వ్యక్తిగతంగా సమస్యలను పరిష్కరించుకోవడం కష్టమని,అందరూ ఐక్యంగా నిలబడితేనే సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. రాజకీయాలకు, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా కాంట్రాక్టర్లందరూ సమావేశానికి హాజరై సంఘ ఐక్యతను చాటాలని యర్రంశెట్టి ముత్తయ్య పిలుపునిచ్చారు.మన ఐక్యతే మన బలం.. మన ఐక్య పోరాటమే మన సమస్యలకు పరిష్కారం అని ఆయన పేర్కొన్నారు.

డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కలెక్టర్ దివాకర్‌కు సన్మానం

- డీసీసీబీ 129వ మహాజన సభలో పాల్గొన్న పాల్వంచ సొసైటీ అధ్యక్షులు
- పాల్వంచ రైతుల గడువు మీరిన రుణాలు రెన్యూవల్ చేయాలని సీఈఓకు వినతి



పాల్వంచ, నవంబర్ 12, ప్రజాజ్యోతి:ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పర్సన్ ఇన్‌చార్జి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌ను డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. గురువారం ఖమ్మం డీసీసీబీ కార్యాలయంలో నిర్వహించిన 129వ మహాజన సభకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్‌ను కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు సొసైటీ అధ్యక్షులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

›» రైతుల రుణాల రెన్యూవల్‌కు వినతి

డీసీసీబీ 129వ మహాజన సభ సందర్భంగా పాల్వంచ సొసైటీలోని రైతుల వాయిదా గడువు మీరిన రుణాలను రెన్యూవల్ చేయించాలని డీసీసీబీ సీఈఓ ఎన్. వెంకట ఆదిత్యను కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేసి రైతుల రుణ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.రైతులకు రుణ సదుపాయాలు కొనసాగించేందుకు, వ్యవసాయ అవసరాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా రుణాల రెన్యూవల్‌పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం డీసీఓ జి. గంగాధర్, భద్రాద్రి కొత్తగూడెం డీసీఓ అవధానుల శ్రీనివాస్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీర హనుమంతరావు, పలువురు సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.